దేశం కోసం (నాటిక)

—పింగళి నాగేంద్రరావు

ప్రదర్శనలో పాల్గొన్నవారు...

శ్రీ ఏ. నాగేశ్వరరావు	—	డాక్టర్
శ్రీ యం. లింగమూర్తి	—	మూర్తి
శ్రీ రమణారెడ్డి	—	రమణ
శ్రీ మిక్కిలినేని	—	భగవంతం
శ్రీమతి సూర్యకాంతం	—	కాంతం
శ్రీమతి కృష్ణకుమారి	—	సరోజ
శ్రీమతి జయంతి	—	జయ

తెర లేచుటకు ముందు

విజయా ప్రొడక్షన్స్‌వారి జాతీయ ప్రబోధ గీతము వినిపిస్తుంది.

తెర పైకి లేస్తుంది.

(అది మూర్తిగారి ఇల్లు. మూర్తిగారి భార్య లక్ష్మికాంతమ్మగారు కళ్ళజోడు పెట్టుకొని చాటలోవున్న బియ్యాన్ని చెరుగుతూ వచ్చి హాలులోవున్న సోఫాలో కూర్చుంటుంది. కళ్ళజోడు సర్దుకుంటూ మధ్య మధ్య విసుక్కొంటూ బియ్యంలో రాళ్లు యేరుతూంది..)

కాంతమ్మ: రామ రామ! ఏరినకొద్దీ వస్తున్నాయి రాళ్ళు....చైనావాడి పాడు యుద్ధం ఎక్కడ నుంచి వచ్చిందో గానీ....పూర్వం బియ్యంలో రాళ్ళు కలిపేవారు. ఇప్పుడు రాళ్ళల్లో బియ్యం కలుపుతున్నట్లున్నారు!

[ఇంతలో నర్సు దుస్తుల్లో జయ వస్తుంది.]

[ఏరటం గొడవలో వున్న కాంతమ్మ జయను చూసీచూడనట్లుగా చూసి బియ్యం చెరుగుతూ వుంటుంది.]

కాం: ఎవరూ... నర్సమ్మా! అబ్బాయి ఆసుపత్రికి వెళ్ళాడు–

[కాంతమ్మ కొన్ని రాళ్ళు ఏరిపారేస్తూ..]

కాం: ఏమో....కాలం మారిపోయింది. వరిచేలలో రాళ్లే పండుతున్నాయేమో!

[తన్ను కాంతమ్మ ఆ దుస్తుల్లో గుర్తించలేదని జయ ముసిముసి నవ్వులు నవ్వుకొంటూ డ్రాయరు దగ్గరకు వెళ్ళి డ్రాయరు లాగి, అందులో వార్తాపత్రిక తీసి ముఖానికి అడ్డంగా పెట్టుకొని చదవడం మొదలుపెడుతుంది. డ్రాయరు చప్పుడికి కాంతమ్మ తిరిగి చూస్తుంది. ముఖానికి పేపరు అడ్డు పెట్టుకొని చదువుతున్న మనిషిని జూసి నర్సు అనుకొని దగ్గరకు వచ్చి....]

కాం: ఏమిటమ్మోయ్ యీ చొరవ? మా యిల్లు ఏమన్నా సత్రమనుకున్నావా? చదివావులే మాలావు పేపరు!

[ముఖానికి అడ్డుగా వున్న పత్రిక లాగివేస్తుంది. జయ ఆ దుస్తుల్లో కనిపించడం ఆమెకు ఆశ్చర్యంగా తోచింది]

కాం: ఎవరు నువ్వు ?

[అంటూ కళ్ళజోడు తీసి జయ వంక మరీ మరీ చూస్తుంది.]

జయ: అమ్మా — చూశావా ! నువ్వా పోల్చుకోలేక పోయావు. ఎంత మారిపోయానో....

కాం : నీకేం కర్మ వచ్చిందనే యీ నర్సమ్మ వేషం ?

జ : కర్మ కాదమ్మా, మన ధర్మం. ఇంటింటికీ ఒక ప్రతినిధిగా యువతీ యువకులందరూ దేశ రక్షణ సైన్యంలో చేరాలి–విజయం సాధించి తీరాలి–

కాం: ఆఁ– తీరాలి....ఏమిటే తీరేది? నీకు పెళ్ళిచేసి ముద్దూ ముచ్చటా చూడాలి అనుకొంటూవుంటే ఇలా అన్యాయ్యం చేస్తావా?

జ : అమ్మా! ఏ ముద్దు ముచ్చటైనా దేశం సుఖంగా వుంటేనేగా–ఇప్పటికే ఆలస్యమైంది. ఇల్లు అంటుకున్న తరవాత బావి త్రవ్వుతున్నట్టయింది. చైనా దురాక్రమణ ఆపటానికి మన సైనికులు ఆ మంచు కొండల్లో అష్టకష్టాలు పడుతున్నారు. వారికి ప్రజల అండదండలు అవసరం.

కాం : ఆఁ– యీ అవసరాలు నాకూ తెలుసు. యీ బుద్ధి నీకు పుట్టింది కాదే.... ఇదంతా.....ఉన్నాడుగా అఖిల భారత దేశభక్తుడు, మీ యబ్బ!

[పోలీసు కానిస్టేబుల్ లయయుక్తంగా అడుగులు వేస్తూ వచ్చి ఆగిపోతాడు. అతన్ని చూసి కాంతమ్మ నివ్వెరపోయి ఆపుజేస్తుంది. మళ్ళీ తెములుకొంటుంది.]

కాం: ఆఁ– ఆఁ– పోలీసాయనా.... ఇక్కడి కెందుకొచ్చాడు?

పోలీస్: (అధికార ధోరణిలో)కాంతమ్మ గారు ఎవరండీ?

కాం : ఆఁ – ఎందుకు?

పో : వారే కావాలి.

జ : మా అమ్మగారే....

[అంటూ కాంతమ్మను చూపిస్తుంది]

కాంతమ్మ వణికిపోతుంది. పోలీసు

ఠాల్యూటుజేసి ఒక కవరు అందిస్తాడు. జయ అందుకుంటుంది.

కాం: యీ కవాతులకేంగానీ . అమ్మా, ఇదేదో చూడవే! మొన్న మీ నాన్న బ్యాంకులో వేస్తానని పచ్చనోట్లు తీసుకెళ్లాడు... ఏం మూడిందో !

[ఈ లోగా జయ ఆ కవరులో కాగితాన్ని తీసి చూస్తుంది.]

జ: (పోలీసుతో) సరే .... థ్యాంక్యూ! మీరు వెళ్ళండి !

[పోలీసు వెళ్ళిపోతాడు జయ పొంగి వచ్చే ఆనందంతో తల్లిని కౌగలించు కుంటుంది.]

జ : అమ్మా .... కంగ్రాట్యులేషన్స్!

కాం : ఏమిటే నీ గొడవ? అందులో ఏముందే?

జ: అవున్లే అమ్మా...ఖ్యాతి, గొప్ప అంతా నీకే కావాలి – మాకేం అక్కర్లేదా?

కాం ; నాకు ఖ్యాతేమిటే.... ప్రఖ్యాతీ.... విఖ్యాతీనీ....

జ ; అదే – వినమ్మా (చదువుకుంది) శ్రీమతి సూరేకారం లక్ష్మీ కాంతమ్మగారు రక్షణనిధికి భూరి విరాళంగా ఇచ్చిన వెయ్యిన్నూట పదహార్లు అభినందనములతో స్వీకరించడమైనది. ప్రభుత్వపు రసీదు అందగలదు.

ఇట్లు

సెక్రటరీ, ఎన్. డి. సి.

కాం: ఇదేదో మందికాదు – సరిగ్గా చూడూ!

జ ! అడ్రెసు మందేనమ్మా–

కాం : సరిగా చూడవే – రామ రామ; భూరి విరాళం నెత్తెక్కిస్తానే... మీ నాన్న మొత్తుకుంటే చిల్లి గవ్వైనా ఇవ్వలేదు....

[ఈలోగా జయ టేబులు దగ్గరకు వెళ్ళి పేపరు అందుకొని...]

జ: అమ్మోయ్, నీపేరు పేపర్లో కూడా పడ్డది. శ్రీ ఎస్. ఆర్. మూర్తిగారి సతీమణి శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు వెయ్యిన్నూట పదహార్లు!

[కాంతమ్మ కళ్ళజోడు సర్దుకొంటూ జయకు దగ్గరగా వెళ్ళి....]

కాం: ఏదేదే .... ఆ(— నా పేరు .... చిత్రంగా వుందే....నా పేరు....మీ నాన్న పేరు....

[ఇంతలో మూర్తి లోపలకు రావడం కాంతమ్మ చూస్తుంది. రెండడుగులు అతని వేపుకు వేస్తుంది]

కాం : ఏమిటయ్యా. యీ గ్రంథం అంతా? నిజమేనా?

మూ : ఆ(– అచ్చులో అబద్ధాలు పడవు–

కాం : అయితే మొన్న నోట్లకట్ట తీసి కెళ్ళి చేసిన నిర్వాకం ఇదా?

జ: ఏం చేశాడమ్మా నాన్న? నీ పేరు మీదే ఇచ్చారుగా – అందరూ నిన్నే పొగుడుతున్నారుగా....

జాతీయ రక్షణనిధికై తెలుగు సినిమా తారలు ప్రదర్శించిన నాటిక.

యువ 1963 జూలై సంచిక నుంచి

కాం: ఆ(–ఆ(–ఆ పొగడ్తలూ యీయన యెత్తులూ అన్నీ నాకు తెలుసు. నా పేరు ప్రక్కన తనపేరూ ఉంటుందని నా పేరు పడితే నా నోరు కడతుం దని పన్నాడు పన్నాగం.

మూ: మరి .... ఇన్నాళ్ళూ నీతో ఎలా చేశాననుకున్నావ్ సంసారం? చూశావా కాంతం, ఆ శేషగిరిరావుగా రింట్లో భార్యా, భర్త, కూతురు, అల్లుడూ, కొడుకూ, కోడలూ, తల తలకీ విరాళాలు ఇస్తుంటే నా తల తీసినట్లయింది. ఆ మంత్రిగారి భార్య నీ దగ్గరకే వస్తే నువ్వు పదివేలైనా ఇవ్వాల్సి వచ్చేది: అందుకని సూక్ష్మంగా అక్కడే యీ పని చేశాను.

[1960 ఏప్రిల్ సంచిక నుంచి]

కాం: ఆ(– అంత తెలివుందీ!

మూ: మరి లేదూ?

కాం: ఆ(– సంతోషించాం – విరాళమని ఇంకెవరొచ్చి అడిగినా, యీ పత్రిక చూపించు! ఇల్లు గుల్ల చేయకు!

జ; మా అమ్మ బంగారు నాన్నా–ముందు కొంత కస్సుబుస్సుమన్నా, తరవాత మనం ఏం చేసినా వొప్పేసు కుంటుంది....

మూ: [జయతో] ఏమమ్మా ఎన్‌లిస్ట్ అయ్యావా?

జ: నా సర్టిఫికెటు చూడగానే నన్ను ఫస్టు బ్యాచిలో పంపిస్తానన్నారు — ఆఫీసరు మీకు అభివందనాలు చెప్పమన్నారు—

మూ: పిచ్చితల్లి ....మీకు, అంటే ఎవరి కనుకున్నావు? నిన్ను కన్న మాతృమూర్తికి .... దేశం కొరకు తన బిడ్డల్ని దీవించి యుద్ధానికి పంపే వీరమాతకి....

కాం: ఏమయ్యో, యీ మూర్తులు, మాతలు కట్టిపెట్టు: యీ పొగడ్తలకు తబ్బిబ్బై నా బిడ్డను యుద్ధానికి పంపిస్తానను కున్నావేమో—అది కలలో వార్త!

మూ: మళ్ళీ ఇలా అంటే ఎలా?

అమ్మాయి పేరు ఇచ్చింది—

కాం: ఇస్తే—

జ: నేను వెళ్ళితీరాలమ్మా—

కాం: ఏమిటే యీ మాటలు? నా కడుపున పుట్టి నన్ను కాదని పోతావా!

జ: అమ్మా! నువ్వు కోపగించడం నాకు మేలు కాదు. నన్ను దీవించి పంపాలి.

మూ: అవును కాంతం—మనస్ఫూర్తిగా

కాం: అఁ—

మూ: అమ్మాయి అంత జాలిగా అడుగుతుంటే దీవించి పంపించు!

కాం: దాని జాలి, మీ పొగడ్తలు, మీ నాటకం నాకు తెలుసు. అది ఎలా వెళుతుందో, వాళ్ళు ఎలా పంపుతారో నేనే వెళ్ళి అడుగుతాను—

మూ: ఏమిటీ? ఆఫీసరు దగ్గరకే?

కాం: అవును—ఆఫీసర్లయితే ఏం? వాళ్ళు బిడ్డా పాపను కన్నవాళ్ళు కారా? పోయి అడుగుతాను—రావే రా!

[అంటూ జయ చేయిపట్టుకొని లాగుతుంది]

కాం: కావాలంటే పదివేలు విరాళంగా ఇస్తాను. నిన్ను పంపటానికి వొప్పుకోను....రావే, రా!

[అంటూ కాంతం నడుం కడుతుంది. ఇంతలో బయటనుంచి 'వందేమాతరం' అంటూ రమణయ్య వస్తాడు.]

రమణయ్య: వందేమాతరం .... సూరేకారం కాంతమ్మకో్కో! నీ భూరి విరాళం తాటికాయంత అక్షరాల్తో పేపర్లో పడ్డది. ఆంధ్రమాతవు, వీరమాతవు, భరతమాతవు.... కూతుర్ని యుద్ధానికి పంపుతున్నావు....

(జయతో) కోడలుపిల్లా! మొగాళ్ళకు సిగ్గువచ్చేటట్లు చేశావు. నిన్ను యీ డిరేసులో చూస్తూవుంటే వీరావేశం వస్తుంది.

కాం: వీరావేశం వస్తే నువ్వు వెళ్ళి చేరకపోయావు? భట్రాజులాగా ఇక్కడి కెందుకొచ్చావు?

ర: ఏదీ—నేను పనిపెట్టుకొని పోతే నా అవతారంజూసి పనికిరానని తిరక్కొట్టారు.

కాం: అందుకే మాకొంప ముట్టించటానికి వచ్చావు—

ర: నేను ముట్టించడం ఏమిటమ్మోయ్? ఒక చెంపదైనా వారు ముట్టిస్తుంటే...

మూర్తి: ఆ మాటే చెబుతున్నాను బావా—ఆవిడకి అర్థంకావడంలేదు—

కాం: మీరు ఎన్ని చెప్పినా, ఎవరు ఎన్ని చెప్పినా, నేను వొప్పుకోను—నా బిడ్డ నాకు దూరంకావడానికి వీల్లేదు.

ర: సరి సరి — అదా సంగతి — ఇంతకూ నీకు ఇష్టంలేదన్నమాట—

(మూర్తి జయల వంక చూసి)

ఆమెకు ఇష్టం లేకుండానేనా మీ దేశాభిమానం? కోడలుపిల్లా! అమ్మకు ఇష్టంలేని పని జరగకూడదు!

కాం: అలా బుద్ధిచెప్పు!

ర: చెపుతాగా కాంతమ్మా — ఒకసారి నువ్వు యిలా రావాలి—

[కాంతమ్మ సంశయంగా రమణయ్యవంక చూస్తుంది. గదివైపు రెండడుగులు వేసిన రమణయ్య ఆగి....]

చూస్తావేమిటమ్మా? ముఖ్యమైన విషయం. నువ్వే మెచ్చుకుంటావుగా....మ్యాజిక్....మ్యాజిక్....

[అంటూ రమణయ్య లోపలకు వెళతాడు. అతని వెనుక కాంతమ్మ వెడుతుంది.]

జ: నాన్నా, నా సంగతికే అమ్మ ఇలా వుంటే, మరి అన్నయ్య సంగతి తెలిస్తే?

మూ: ఫరవాలేదు లేమ్మా — ఎంతైనా తల్లి మమకారం. మాటల్లో తీర్చగలమా?

జ: మరి, అమ్మ వొప్పుకునేటట్లు లేదు—

మూ: నేను వొప్పిస్తాగా....

[కాంతమ్మ లోపలినుంచి రావటం చూసి మూర్తి జయలు మాట్లాడడం మానివేస్తారు.]

కాం: ఏమయ్యోయ్. నిన్నే...ఇదుగో.... చూశావా, మన రమణ ఎంత మంచి వార్త తెచ్చాడో — జయా! వెళ్ళి మామయ్యకు కాఫీ ఇవ్వమ్మా!

[కొంచెం దూరంగా నిలబడ్డ రమణయ్య జయను చిటికలు వేసి పిలుస్తాడు. జయ రమణయ్యలు లోపలకు వెళతారు.]

మూ: బావ ఏం మ్యాజిక్ చేశాడోగానీ, కాఫీనీళ్ళు ముట్టాయి—

కాం: అదికాదయ్యా — భగవంతంగారు వస్తున్నారట. మన రమణయ్యకు తంతి వచ్చింది, కూతురు సరోజను కూడా తీసుకొస్తున్నారట.

[మూర్తి వెలవెల పోతాడు.]

మూ: యీ సమయంలో వీళ్ళు వస్తున్నారేమిటి?

కాం: అబ్బబ్బ! ఎందుకయ్యా అలా తెల్లబోతావూ? యీ మాత్రం తెల్సుకోలేవూ? మన అబ్బాయి వాళ్ళ అమ్మాయి ప్రేమించుకున్నారయ్యో — ఆ సంబంధం మనం వొప్పుకున్నామయ్యో—ఏదో ముచ్చటగా మనకు కోడల్ని చూపించి ముహూర్తం పెట్టుకోవాలని వస్తున్నారు....

మూ: అఁ— ఇప్పుడు ముహూర్తమా? ఇప్పుడేఁ లగ్నాలు లేవే.......

కాం: అన్నీ నీకు తెలిసినట్లు మాట్లాడకు! లేకపోతే వాళ్లు ఎందుకొస్తారు? వాళ్లు ఏ ముహూర్తం అన్నా చెప్పే సుకో — ఆ భగవంతంగారు భగవం తుడులాగా వస్తున్నాడు. ముహూర్తం పెట్టారంటే జయ తిక్క కూడా వదుల్తుంది. నరుసంట నరుసు! అదీ. దాని తల బిరుసు— అన్నయ్య పెళ్ళి ముందుపెట్టుకొని ఎలా వెళ తుందో చూస్తాను—పైగా అన్నగారి మాటంటే దానికి గురి. వాడే నచ్చ చెప్తాడు—

మూ: వాడి మాటంటే అమ్మాయికేగాదు, నీకూ గురే. ఇది యుద్ధ సమయం కాకపోతే అబ్బాయికి ట్రాన్స్‌ఫర్ వచ్చిందని విన్నాను. ఎక్కడికో.... ఏమిటో....

కాం: అబ్బబ్బ! తీరి కూర్చొని ఏమి టయ్యా నువ్వూ, నీ అనాచ్యాలూను?

[కాంతమ్మ లోపలికు వస్తున్న కొడుకును చూస్తుంది

కాం: రా నాయనా, రా! ఏమిటి ఇవ్వాళ ఇంత పెందలాడే వచ్చావు?

[మూర్తి సందిగ్ధంలో పడతాడు. తలపట్టు కొని లోపలకు వెళ్ళబోతూ....]

మూ: అబ్బబ్బ... జయా, అమృతాంజనం ఎక్కడుందమ్మా?

[మూర్తి లోపలకు వెళ్తాడు. డాక్టరు స్టెత స్కోపు బల్లమీద పెడతాడు. కాంతమ్మ కొడుకు దగ్గరకు వెళుతుంది. డాక్టర్ ఏదో చెప్పబోయి తటపటాయిస్తాడు.]

డాక్టరు: అమ్మా—

కాం: అలావున్నావేమిట్రా?

డా: ఏమి లేదమ్మా — యుద్ధరంగానికి చాలా మంది డాక్టర్లు కావలసివచ్చారు. నా సాటి డాక్టర్లంతా వెళుతున్నారు—

కాం: అంతేకదా—వెళ్లేవాళ్లు వెళతారు మనకెందుకా గొడవ?

డా: అమ్మా, నాన్నగారికంటే నువ్వే ధైర్యస్తురాలివని నాకు తెలుసు.

'యువ జనవరి 1960 సంచిక నుండి'

మనిషిలో మనిషి

సమయంవస్తే దేనికైనా నువ్వే నిల బడతావు....

కాం: నిలుచునే వున్నాను నాయనా— అదేదో తొందరగా చెప్పూ!

డా: నీఫాలో గాయపడ్డ సైనికులకు వైద్యసేవ చేయటానికి నేనూ వెళ తున్నాను. ఇవ్వాళే ప్రయాణం.

కాం: నిజమేనట్రా? నిజమేనట్రా? యీ మాట? నడుం విరిగిపోయింది....

[కాంతమ్మ సోఫాలో కూలబడుతుంది.]

కాం: నాతో చెప్పకుండా ఇంత పని చేశావా? నీ తల్లి చచ్చిపోయిందను కున్నావా?

[ఇంతలో లోపలినుంచి రమణయ్య వస్తాడు.]

ర: డాక్టర్! నీ దేశాభిమానానికి నిన్ను అభినందించవలసిన వాడనేగానీ, మీ యమ్మ అవస్థచూస్తే జాలేస్తుంది. కాంతమ్మా, నువ్వు శోషపడకు? జయా! కాస్త మంచినీళ్ళు పట్టుకురా—

నే చెబుతాను—

కాం: రమణా, అబ్బాయికి నువ్వైనా కాస్త నెమ్మదిగా చెప్పూ!

ర: ఇంకేమిటి చెప్పేది? ఎవరి కొంపలో వాళ్ళని చల్లగా కూర్చోనివ్వకుండా ఆ చైనావాడు ఇంత తిరకాసు తెచ్చి పెట్టాడు.

డా: మామయ్యా? ఆ చైనావాడు మేలే చేశాడు. మీబోటి వాళ్ళందరూ సుఖం మరిగి సోమరులై పోతుంటే మంచి చురక తగిలించాడు. కక్షలు విరోధాలు మాని ప్రజానాయకులందరూ దేశ రక్షణకై నడుంకట్టి నిలచేటట్లు చేశాడు—

[జయ మంచినీళ్ళు తీసుకొనివచ్చి తల్లికి ఇస్తుంది.]

జ: మంచినీళ్ళు ఇవిగోమ్మా—

కాం: మీ నాన్న ఏడమ్మా?

జ: నాన్నా....

[లోపలినుంచి వస్తూ]

మూ: వస్తున్నా—ఏమిటి?

కాం: ఏముంది - నువ్వూ నేనూ కూడా పిల్లలకు కాకుండా పోయాం. వాడూ యుద్ధంలో చేరాడట.

మూ: కాంతం! వాళ్ళు యువకులు. భావి భారత పౌరులు. దేశ భవిష్యత్తు వాళ్ళమీద ఆధారపడుతుంది. వాళ్ళ బాధ్యతలు వాళ్ళకు తెల్సు. వాళ్ళ నిర్ణయాలు మనకు బాధాకరమైనా గుండె రాయిజేసుకొని వాళ్ళను ఆశీర్వదించాలి—

ర: నీది గుండో చెరువో గానీ పరశు రాముడిలాగా మాట్లాడావు-ఆ కన్న తల్లి బిడ్డలకోసం కుమిలిపోతుం దయ్యా—

డా: మామయ్యా! దేశరక్షణ కోసం ఆ మంచుకొండల్లో చైనా ముష్కరులతో పోరాడి ప్రాణాలు అర్పిస్తున్న మహావీరులకు తల్లిదండ్రులు లేరా? బంధువులు లేరా? వారు ప్రేమను మమకారాన్ని చంపుకొని తమ ప్రియ సంతానాన్ని రణరంగానికి పంపటం లేదా? వీరపుత్రులు కూలిపోయినా ధైర్యంగా నిలవడం లేదా?

కాం: మరి ఆ తల్లిదండ్రులు, ఆ ధైర్యం నేను తెచ్చుకోలేకుండా వున్నాను.

ర: అల్లుడూ! యీ మాటతో అమ్మకి సగం ధైర్యం వచ్చినట్టే—

జ: లేకపోతే మనకుమల్లే అధైర్యపడి వారి తల్లిదండ్రులు ఆ వీరులకు పిరికి మందుపోసి ఇంటిలోనే కట్టివేసుకుంటే యీ పాటికి మన గతి ఏమయ్యేది?

ర: ఏమయ్యేది? చైనా సర్పం మన యింటిముందు బుస్సలు కొట్టేది నిజమేగానీ, దాని పడగ చితక కొట్ట డానికి హేమాహేమీలు ఘటికులు పూనుకోవాలి. సామాన్యులం మనతో ఏమవుతుందయ్యా?

మూ: బావా, అదే పొరపాటు-సామాన్యులందరితో కూడిందే సమాజం, సంఘబలం. ప్రజాశక్తి ఎంతటి ప్రచండ ప్రళయాన్నైనా ఎదిరించగలదు. ఇదే మనం పాశ్చాత్య దేశాల నుంచి నేర్చుకోవలసినది.

మూ: రెండవ ప్రపంచ యుద్ధంలో ఆ హిట్లరు మారణహోమానికి గురి అవుతున్న దేశప్రజలందరూ ఎంత ధైర్యంతో నిలిచారో ఎంత త్యాగం చేశారో తెలుసా? తమ కడుపులు కట్టుకొని వారానికి ఒకరొట్టె చొప్పున తిని, ఆ మిగిల్చిన ఆహారాన్నంతా యుద్ధవీరులకే సమర్పించారు. కరుణారస మూర్తులైన తల్లులు తమ పిల్లలకు ఇచ్చే బిస్కట్లు కూడా సైనికులకే పంపారే — వారు చేసిన త్యాగంలో ఎన్నివేలమంది మరణించారో తెలుసా? దేశమంటే మట్టి కాదోయ్ అని ఋజువుచేయవలసిన అవసరం మనక్కూడా వచ్చింది. మన స్వాతంత్ర్య రక్షణకోసం సర్వస్వం ధారపోసైనాసరే—ఆ చైనా వాళ్ళను, ఆ మిత్రద్రోహులను, ఆ విశ్వాసఘాతకులను ఆ వంచకులను, మెడపట్టి బైటకుగెంటాల్సిందే. రాణాప్రతాప్ .... వీరశివాజీ .... ఝాన్సీలక్ష్మిలను కన్న దేశమయ్యా మంది....

[మూర్తిగారు మాట్లాడుతున్నప్పుడు డాక్టరు దేనికొరకో టేబులుమీద వెతుకుతూ వుంటాడు.]

డా: జయా, నాకు టెలిగ్రాం ఏమీ రాలేదా?

కాం: ఎందుకు నాయనా? ప్రయాణం కూడా ఇప్పుడే కడదామనా? జయ కూడా చెప్పుల్లో కాళ్లు పెట్టుకొని కూర్చుంది. దాన్ని కూడా నువ్వే ప్రయాణం చేశావుగా — మీకు నేను ఇంత విషం అయిపోయానా?

డా: అమ్మా—

జ: అంతమాట అనకమ్మా—

[డాక్టరు, జయలు తల్లికి దగ్గరగా వచ్చి ఇరువైపులా కూర్చుంటారు.]

కాం: మీ యిద్దరూ కూడా యుద్ధానికే వెళితే నేను ఇక్కడ బ్రతికుంటానా?

డా: అమ్మా! మన బ్రతుకుల విషయమే నువ్వు ఆలోచిస్తున్నావుగానీ, దేశం నాశనం అయిపోతే మనం ఏమై పోతామో నువ్వు విచారించడంలేదు. చిన్నా పెద్ద, స్త్రీలు పురుషులు అని భేదంలేకుండా ప్రజలందరూ ఏకమై ఎదిరిస్తేనేగానీ యీ చైనాభూతం ఆగేదికాదు. ఇవ్వాళ మన సుఖం చూసుకుంటే మనం నాశనం కావటమేగాక భావి భారత సంతానాన్ని శాశ్వతంగా బానిసలను చేసినవాళ్ళం అవుతాం. యీ అపదను గ్రహించి తల్లివైన నీవు మమ్మల్ని ఆశీర్వదించి పంపించాలమ్మా! లేకపోతే, మాకు జయంలేదు....

[ఏదో బయట చప్పుడు అవుతున్నట్లు విని రమణయ్య ఎవ్వరో వచ్చినట్లు అభిన యిస్తూ బైటకు వెళతాడు.]

కాం: అంతేనా... అంతేనా ....

[ఆశీర్వదించినట్లు చేతులు ఊపుతుంది. మౌనంగా నిలబడ్డ మూర్తి తృప్తిగా తల ఊపుతాడు. ఇంతలో రమణయ్య చిటికలు వేసుకొంటూ లోపలకు వస్తారు]

ర: బావా! పెళ్ళివారు వస్తున్నారు—

[మూర్తి రమణయ్యలు ద్వారం వైపు వెళతారు.]

కాం: అ(— అబ్బాయీ, కాబోయే మీ మామగారు వస్తున్నారు. సరోజ కూడా వస్తుంది. మరి—మీరూ మీరూ ప్రేమించుకున్నారుగా—వాళ్ళకు ఏమి సమాధానం చెబుతావో నువ్వే చెప్పుకో — నేను మాత్రం వాళ్ళకు ఎదుటపడలేను.

[అంటూ కాంతమ్మ లోపలకు వెళుతుంది. అడుగుల చప్పుడు వచ్చేవైపు డాక్టరు, జయలు చూస్తారు. మూర్తి భగవంతం గారికి సరోజకు దారిచూపిస్తూ లోపలకు తీసుకొస్తూ వుంటాడు. రమణయ్య వాళ్ళతో వుంటాడు.]

మూ: దయచేయండి....దయచేయండి....

[అందరూ స్టేజిమీదకు వస్తారు. భగవంతం దగ్గర రెండు మూడు వార్తా పత్రికలు వుంటాయి.]

డా: నమస్కారం మామగారూ!

జ: నమస్తే వదినా—

ర: జయా. అట్టా నిలబడ్డావే? వదిన ఎక్కడికీ పోదులే....అందరికీ కాఫీ సత్కారం చూడూ—

జ: ఓ—

[అంటూ లోపలకు వెళుతుంది.]

భగవంతం: బావగారూ! నేను మీతో ముఖ్యంగా మాట్లాడాలి—చెల్లాయమ్మ గారేరీ?

ర: శుభం....శుభం....లోపలున్నారు—

దయచేయండి!

[అంటూ లోపలకు దారితీస్తాడు. అతని వెనుక భగవంతం, మూర్తులు వెళతారు. స్టేజిమీద సరోజ డాక్టరు మాత్రమే వుంటారు. సరోజ టేబులు దగ్గరగా వెళ్ళి నిలబడుతుంది. డాక్టరు చనువుగా ఆమె దగ్గరకు వెళ్ళి భుజం మీద తడతాడు—]

డా: వచ్చావా సరోజా—కారుమీదా? రైలు మీదా?

సరోజ: రెంటిమీదా కాదు — ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం మీద—

డా: ఓ. కె. ఇంక మనం వైర్‌లెస్‌మీదే నీఫా వెళ్ళిపోవచ్చు—

స: ఇంత స్పీడ్—మా నాన్నగారు తట్టుకో లేకుండా వున్నారు. మీ టెలిగ్రాం చూడగానే ఆయన చాలా బాధపడ్డారు.

డా: అవును సరూ — మా అమ్మ కూడా బాధపడుతుంది. కానీ నాక్కావలసింది నీ మాట.

స: నా మాటే కావలసివుంటే నాతో సంప్రదించకుండా మీ రీ నిర్ణయానికి వస్తారా?

డా: సరూ! ఏమిటామాటలు? ఏ పరిస్థితుల్లో ఇలా నిర్ణయానికి వచ్చానో నువ్వు తెల్సుకోగలవనుకున్నాను. ఆమోదిస్తావన్న ధైర్యంతోనే టెలిగ్రామ్ ఇచ్చాను.

స: ఏమో! మీ నిర్ణయానికి నా మనస్సు ఎంతో బాధపడుతుంది—

[కారే కన్నీరు డాక్టరు చూడకూడదని తల తిప్పుకుంటుంది. అది గ్రహించిన డాక్టరు ఆమె భుజాలు పట్టుకొని తన వైపుకు తిప్పుకుంటాడు.]

డా: సరూ! ఇది కన్నీళ్ళకు సమయం కాదు—

స: కాదు—నాకూ తెలుసు. కానీ, నా కోరికొక్కటే. మన వివాహం జరిగి, నేను మీ భార్యను అనిపించు కున్న తరవాతే మీరు వెళ్ళాలి—

యువ 1960 సెప్టెంబరు సంచిక నుండి

ఊఁ బాగాచాపు నాలుక ! ఏదీ ఏదీ ! లోపల ఏదో అంటుకుని ఉన్నట్టుందే ! అణాస్టాంపు లాగు ఉందే !

ఓహో ! ఇక్కడుందా ? దానికోసం తెగ వెతుక్కుంటున్నానండీ !

[మాట్లాడుతూ సరోజ నెమ్మదిగా ముందుకు అడుగులు వేస్తుంది. డాక్టరు ఆమె వెనుకే నడిచి ఆమెకు ఎదురుగా నిలుస్తాడు.]

డా: సరూ! చదువులో, సంస్కారంలో నాతో సరిసమానురాలవు. నువ్వు కూడా ఇలా మాట్లాడుతావా? నీవే ఇలా మాట్లాడితే అర్థంలేదు. దేశమంతా యుద్ధభయంతో సంక్షోభించి పోతుంటే మనం వివాహాలనీ, విందులనీ కాలక్షేపంచేస్తే దేశద్రోహాలం ఆత్మవంచకులం అవుతాం—

[ఇంతలో జయ పేపరు పట్టుకొని పరుగెత్తుకొస్తుంది.]

జ: అన్నయ్యా....వదినా .... చూశారా! అద్భుతమైన వార్త........

[పేపరులోని విషయం చదువుతుంది.]

జ: శ్రీపురంలో శ్రీమంతులందరూ దేశ రక్షణనిధికి బంగారం దానంచేస్తుంటే, ఒక పేదరాలు ముందుకు వచ్చి నే నివ్వగలిగే బంగారం ఇదిగో అంటూ తన నలుగురి కొడుకుల్ని యుద్ధ రంగానికి సైనికులుగా సమర్పించింది—

చూశారా, యీ వీరాంగన త్యాగం! భారత మహిళలందరికీ ఆదర్శం.

[జయ యీ వార్త చదువుతుంటే ఒక్కొక్కరుగా ఇంట్లోంచి అందరూ బయటకు వచ్చి నిలుస్తారు.

భ: అవునమ్మా—నువ్వూ చెప్పావు—మీ నాన్నగారూ చెప్పారు. (సరోజతో) అమ్మాయీ, ఏమన్నాడు డాక్టర్? తన నిర్ణయం మార్చుకున్నాడా?

డా: మార్చుకోమని మీ అంతటివారు తెలవిస్తారా మామగారూ? మీ మమకారంకొద్దీ మన కర్తవ్యాన్నే మరచిపొమ్మంటారా?

మూ: బావగారూ! మన్నించండి! మన దేశానికి దాపురించిన ప్రమాదం ఎంత ఘోరమైందో మీరు గుర్తించటంలేదు. శాంతిసమరంతో బ్రిటీషు వారిని సాధించి సంపాదించిన మన స్వాతంత్ర్యాన్ని ఇలాగే నిలబెట్టుకోగలమని భ్రమపడకండి .... వాళ్ళు ఓడలమీద వర్తకానికి వచ్చిన నాగరికులు. మన స్వాతంత్ర్య దీక్షను గుర్తించి మిత్రులుగానే విమానాల్లో వెళ్ళిపోయిన శాంతికాముకులు. కాని, కొండకోనలలో నుంచి హఠాత్తుగా మనపై విరుచుకుపడ్డ చైనావాళ్ళు మొగటుముష్కరులు, వాళ్ళ దుష్కాంక్షకు మితిలేదు. కబంధ హస్తాలు చాచి ప్రపంచాన్ని అంతా కబళించాలని చూస్తున్నారు.

కాం: నువ్వు మాట్లాడకయ్యా - కుదుట పడుతున్న గుండెకూడా చెదిరిపోతుంది—

భ: మీ గుండె చెదిరిపోతుంది — మేం బెదిరిపోతున్నాం. అమ్మాయీ, ఇక చాలు! అందరి అభిప్రాయాలు విశదమయ్యాయిగానీ ఇంక రా! నా ఆస్థినంతా వెచ్చించైనా సరే, ఇంకో సంబంధం చూస్తాను—

స: నాన్నా! నేను యీ జన్మలో పెళ్ళి జేసుకునేయోగమే వుంటే నా జీవితం నా వివాహం వీరితోనే. వారి ఆశయమే నా ఆశయం. దేశంకోసం వారి నిర్ణయమే నా నిర్ణయం.

ర: వీరవనితవు.... వీరవనితవు .... బలే మాటన్నావమ్మాయీ—

భ: అమ్మాయీ, నిన్ను జూసి నేను గర్విస్తున్నానమ్మా — నీ స్వంత బుద్ధితో యీ మాట వినాలని అలా అన్నాను. అంతే.

[సరోజ డాక్టరుకు కొంచెం దగ్గరగా వెడుతుంది.]

కాం: ఓహో! స్వంతబుద్ధి మీకేనా? నాకూ వుంది. మాదసలు వీరవంశం. మా తాత సుబేదారు, ముత్తాత జమేదారు, మా నాలుగోతాత హవల్దారు...

ర: కబర్దార్! జయా, పళ్ళెం పట్టుకురా! నే చెబుతా—

[జయ వెళుతుంది.]

కాం: ఏమిటయ్యా నువ్వు చెప్పేది? సరోజా, నువ్వు చెప్పూ! నువ్వు నా కోడలవేగా?

స: అవునత్తయ్యా—

కాం: ఎప్పటికీ?

స: అవునత్తయ్యా—

కాం: నే చెప్పినట్లు వింటావా?

స: అలాగే అత్తయ్యా—

కాం: అయితే మీ వివాహం విజయం తరువాత. నీ భర్తకు వీరతిలకం పెట్టి హారతి ఇచ్చి పంపించమ్మా?

[జయ హారతిపళ్ళెం పట్టుకొస్తుంది—]

ర: కాంతమ్మోయ్! మీ వీరకుటుంబం ఇలా జగన్నాథునిరథంలా సమరానికి సాగుతుందని తెలిసే సిద్ధంగా వచ్చా. ఇదిగో కర్పూరం.... కుంకం....

[అంటూ, జేబులోనుంచి కర్పూరం కుంకం తీసి పళ్ళెంలో పెట్టి హారతి వెలిగిస్తాడు. సరోజ జయచేతిలోని పళ్ళెం తీసుకుంటుంది. డాక్టరుకు కుంకుమ పెట్టి హారతి ఇస్తుంది.]

జ: అన్నయ్యా జిందాబాద్! వదినా జిందాబాద్!

మూ: అమ్మా, సరోజా? ఆడబిడ్డను కూడా ఆశీర్వదించమ్మా!

[సరోజ జయకు తిలకాన్ని పెట్టి హారతి ఇస్తుంది.]

ర: జయమ్మా జిందాబాద్?

నిదురమత్తులోన నీడుగా నామాలు
పెట్టి స్వామివారు పిల్లినుదుట
పిల్లి భక్తి పుట్టి చెల్లించె పులిహోర
విశ్వదాభిరామ వినురవేమ

—కృష్ణశాస్త్రి